# జలాధార జలహారతి పనుల పరిశీలన

## ఎంపిడిఓ సీతారామ రావు





**గిద్దలూరు పెన్ పవర్ మే 30**

క్రిస్టంశెట్టి పల్లె పంచాయితీ పరిధిలో ఉప్పలపాడు గ్రామంలో జల ధారా జల హారతి లో భాగంగా మంజూరైన పనులను ఎంపిడిఓ సీతారామరావు శుక్రవారం పరిశీలించి కూలీలకు అవగాహన కల్పించారు, ఎంపిడిఓ వెంట పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ స్వర్ణ గ్రామం ఇంజనీరింగ్ సహాయకులు రెహ్మాన్ పాల్గొన్నారు. అంబవరం స్వర్ణ గ్రామం కార్యాలయమును ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఉద్యోగులకు పింఛను పంపిణీ సమయంలో లబ్ధిదారులతో ఏ విధముగా ప్రవర్తించవలెనో దిశా నిర్దేశం చేశారు. గ్రామములోపారిశుధ్య నిర్వహణ విషయంలో అవసరమైన సైడు కాల్వలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా అంచనాలు తయారు చేసి పంపాలని ఇంజనీరింగ్ సహాయకులను ఆదేశించారు, కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పై నిరంతర పర్యవేక్షణ అవసరం...

## మాజీ ఎమ్మెల్యే కదిరి





**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 30**

సర్ పట్ల అలసత్యం వద్దని ఓటర్ల జాబితాపై నిరంతర పర్యవేక్షణ అవసరమని మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసిపి పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం విశాఖపట్నం జిల్లా దక్షణం నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ ఆధ్వర్యంలో బి ఎల్ ఏ ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కదిరి బాబురావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఈవీఎంలు, సర్ ధైర్యంతోనే రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గట్టెక్కే ప్రయత్నం చేస్తున్నాడని ధ్వజమెత్తారు.మన పార్టీ బిఎల్ఏలు ఈనెల 15 నుండి జరిగే సర్వే ను దృష్టిలో పెట్టుకొని ఓటర్ లిస్టును తరచుగా చెక్ చేసుకోవాలని సూచించారు. లిస్టులో ఉన్న ఓటర్లలో స్థానికులు ఎవరు వలసలు ఎవరు వెళ్లారో సమర్థవంతంగా గుర్తించి బిఎల్ఏలు మనపార్టీకి వార్ రూమ్ లా పని చేయాలని కోరారు.నియోజకవర్గ కేంద్రంలో వార్ రూమ్ ఏర్పాటు చేసుకొని ఓట్ల వెరిఫికేషన్ లో ఏమైనా అవకతవకలు జరిగితే ఇంచార్జి వెంటనే స్పందించాలని సూచించారు .సర్ కార్యక్రమం పట్ల ఏమాత్రం అలసత్వం ప్రదర్శించిన జరిగే పరిణామాలు ఇటీవల తమిళనాడు ,పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు చవిచూశారని తెలిపారు .ప్రతి ఓటు కీలకమని తెలియజేశారు .ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల నిరోధానికి కిల్కారి సేవలు దోహదం







**కొమరోలు పెన్ పవర్ మే 30**

మాతా శిశు మరణాల నిరోధానికి కిల్కారి సేవలు దోహదపడతాయని కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు పేర్కొన్నారు . కిల్కారిసేవల పై ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించేందుకు శనివారం కొమరోలు లోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఆ కార్యక్రమానికి కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీ హెచ్ ఈ ఓ ఆవులయ్య అధ్యక్షత వహించగా, కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి వి శాంతి, కిల్కారి రీజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా రాజు మాట్లాడుతూ మాతా శిశు మరణాలను నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం కిల్కారి కాల్స్ ను ప్రవేశపెట్టిందని చెప్పారు. కిల్కారి కాల్ నెలకు ఒకసారి వాయిస్ ద్వారా తల్లి బిడ్డల సంరక్షణ గురించి చెబుతారని, గర్భిణీ అయిన నాలుగవ నెల నుంచి పుట్టిన శిశువు కు సంవత్సరం వయసు వచ్చేంతవరకు కిల్ కార్ కాల్స్ వస్తాయని ఆయన పేర్కొన్నారు. నెలకు ఒకసారి వచ్చే కిల్కారి కాల్ నెంబరు 911600404660 ను గర్భిణీలు మరియు బాలింతలు తమ మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకోవాలని ఆయన సూచించారు. రెండో పర్యాయం సమాచారాన్ని వినాలనుకునే వారు 14423 లేక టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి వినవచ్చని ఆయన వివరించారు. కిల్కారి కాల్ ద్వారా గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, హై రిస్క్, బర్పాన్ ,టీకాలు, ఫ్యామిలీ ప్లానింగ్, రక్తహీనత తదితర సమాచారాన్ని గర్భిణీ బాలింతలకు అవసరమైన అతి ప్రాముఖ్యమైన సలహాలు సూచనలు వివరిస్తారని ఆయన తెలిపారు .గర్భిణీలు, బాలింతలు కిల్కారి సేవలను వినియోగించుకునే విధంగా ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించాలని. ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిల్కారి కాల్స్ ను గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొమరోలు వైద్యాధికారిని శాంతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిల్కారి సేవలు గర్భిణీలు బాలింతల కు ఒక వరం లాంటిదని ఆమె పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో హెచ్ వి సౌజన్య ,ఏఎన్ఎమ్ లు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే...హెల్మెట్ పునర్జన్మనిస్తుంది...

## ఎస్ఐ సాంబశివరావు



**పుల్లల చెరువు, పెన్ పవర్ మే 30**

రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాలను తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని పుల్లల చెరువు ఎస్ఐ సాంబశివరావు సూచించారు.అమ్మ మనకు జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుంది అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ సాంబశివరావు మాట్లాడుతూ 35ద్విచక్ర వాహనాలకు ఈ చలాన వేసినట్లు తెలిపారు.ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు తలకు బలమైన గాయాలు తగలకుండా కాపాడేది హెల్మెట్ మాత్రమేనని చెప్పారు. చిన్నపాటి ప్రమాదం అయినా హెల్మెట్ లేకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేశాయని తెలిపారు.అయినప్పటికీ కొంతమంది యువకులు, వాహనదారులు నిబంధనలను పట్టించుకోకుండా హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.హెల్మెట్ ధరించడం వల్ల కేవలం జరిమానాలు తప్పించుకోవడమే కాకుండా ప్రాణాలను సైతం రక్షించుకోవచ్చని వివరించారు.ప్రయాణ సమయంలో వాహనదారుడితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొన్నారు. యువత తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భద్రమైన ప్రయాణమే కుటుంబానికి ఆనందాన్ని అందిస్తుందని ఎస్ఐ సాంబశివరావు అన్నారు. హెల్మెట్‌ను కేవలం ఒక వస్తువుగా కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచంగా భావించి ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అక్రమ లే అవుట్లపై రెండవ రోజు కూడా ఉక్కుపాదం




**గిద్దలూరు పెన్ పవర్ మే 30**

అక్రమ వెంచర్లపై పురపాలక అధికారులు రెండవరోజు కూడా చర్యలు చేపట్టి హద్దు రాళ్లను అంతర్గత రోడ్లను తొలగిస్తున్నారు. గిద్దలూరు పురపాలక సంఘ పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు రెండవ రోజు కూడా అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులపై నిఘా మరింత కట్టుదిట్టం చేశారు. కొంతమంది రియల్ ఎస్టేట్ నిర్వాహకులు సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే ప్లాట్లు వేసి విక్రయిస్తూ సామాన్య ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని అధికారులు తెలిపారు. ఇటువంటి వెంచర్లలో పెట్టుబడులు పెట్టి ప్రజలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే ముందు లే అవుట్‌కు సంబంధిత శాఖల నుంచి అనుమతులు ఉన్నాయా లేదా, ఆమోద పత్రాలు చెల్లుబాటు అవుతున్నాయా అనే విషయాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అనుమతులు లేని లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తక్కువ ధరలు, ఆకర్షణీయమైన ప్రకటనలను చూసి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు అక్రమ లే అవుట్లు, అనుమతులు లేని వెంచర్లపై రానున్న రోజుల్లో కూడా విస్తృత తనిఖీలు, కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు అనుమతులు పొందిన వెంచర్లలో మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేసి తమ పెట్టుబడులను సురక్షితంగా చేసుకోవాలని సూచించారు.




# లేబర్ కోడ్స్ రద్దు చేసేంతవరకు ఐక్య పోరాటాలు




**గిద్దలూరు పెన్ పవర్ మే 30**

సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బి నర్సింహులు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మారుస్తూ పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడంతో కార్మికుల హక్కులు కాలరాస్తుంది అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు ఐక్య పోరాటాలు చేయాలని అన్నారు.

సిఐటియు 1970లో ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిందని అన్నారు. రాబోయే రోజులలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ముందుండి పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి శ్రీనివాసులు ముఠా కార్మిక సంఘం నాయకులు ఎన్ వీరయ్య ఎస్ పిచ్చి రెడ్డి శేఖర్ చందు చంటి తదితరులు పాల్గొన్నారు.

# సాన్విక బారసాల కార్యక్రమంలో పాల్గొన్న..మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 30**

డాక్టర్ కదిరి భానువరుణ్,డాక్టర్ హరిణి ల కుమార్తె సాన్విక బారసాల కార్యక్రమం శుక్రవారం రాత్రి హైదరాబాద్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ క్లబ్ లో జరిగింది. ఈ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని సాన్విక ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్ రావు కుటుంబ సభ్యులు,కదిరి పార్థసారధి కుటుంబ సభ్యులు,కదిరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు,రక్షిత ఫార్మ కంపెనీ అధినేత చందన రామేశ్వర రావు గారు,కదిరి వంధిత్, అనురూప్ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

